# ప్రజాజ్యోతి

## కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

గురువారం 24 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:11





# 'బెస్ట్ మీసేవ వీఎల్ఈ'

## అవార్డు అందుకున్న నగునూరి శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి:** డిజిటల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన మీసేవ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్‌కు అరుదైన గౌరవం దక్కింది. మెటా యాడ్స్ క్యాంపెయిన్ సేవలను అత్యుత్తమంగా అందించినందుకు ఆయనకు 'బెస్ట్ మీసేవ వీఎల్ఈ' అవార్డు లభించింది. మిగతా 2 లో

# వైభవంగా సాగుతున్న వినాయక నిమజ్జన వేడుకలు



- వినాయకుడికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె ప్రత్యేక పూజలు
- వాటర్ ఫౌంటెన్ ప్రారంభించిన విప్ - అలరించిన స్కూల్ విద్యార్థుల నృత్యాలు, పాటల కార్యక్రమం

**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేములవాడ పట్టణంలో బుధవారం వినాయక నిమజ్జన వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువు బండ్ పార్క్ వద్ద శోభాయాత్ర, నిమజ్జన వేడుకలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితెతో కలిసి వినాయకుడికి పూజలు చేసి.. ప్రారంభించారు. మిగతా 2 లో



# అమ్మను మించిన దైవం ఉన్నదా?

- డాక్టర్ రఘు మాతృమూర్తి పుష్పలత ద్వాదశ దిన కర్మకు తరలివచ్చిన అన్ని పార్టీల నాయకులుపుష్పలతకు ఘన నివాళులు.. - రఘు కుటుంబాన్ని పరామర్శించిన రాజకీయ, సామాజిక ప్రముఖులు

**కోరుట్ల, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి** తల్లి ప్రేమకు మించిన అనుబంధం లేదని, తల్లి స్థానాన్ని మరెవరూ భర్తీ చేయలేరని పలువురు పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు మాతృమూర్తి చిట్నేని పుష్పలత ఇటీవల పరమపదించడంతో బుధవారం మెట్ పల్లి పట్టణంలో వెల్లుల రోడ్ విదిల్ రెడ్డి గార్డెన్‌లో ద్వాదశ దిన కర్మ నిర్వహించారు. మిగతా 2 లో



# అమ్మను మించిన దైవం ఉన్నదా?

మొదటిపేజీ తరువాయి



ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పలతకు నివాళులర్పించారు.

**- పుష్పలత మృతి పట్ల సంతాపం**

పుష్పలత మృతి పట్ల పలువురు నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, పుష్పలత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కుటుంబంలో తల్లికి ఉన్న స్థానం ఎంతో గొప్పదని, తల్లిని కోల్పోవడం పూడ్చలేని లోటని అన్నారు. పుష్పలత కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు.

**- రాజకీయాలకు అతీతంగా తరలివచ్చిన నేతలు**

డాక్టర్ రఘు మాతృమూర్తి ద్వాదశ దిన కర్మ కార్యక్రమానికి నియోజకవర్గంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం ప్రత్యేకంగా నిలిచింది.



రాజకీయ భేదాలను పక్కనపెట్టి నాయకులు ఒకే వేదికపైకి వచ్చి పుష్పలతకు నివాళులర్పించారు. కోరుట్ల నియోజకవర్గంలో వివిధ రాజకీయ, సామాజిక వర్గాలతో డాక్టర్ రఘుకు ఉన్న పరిచయాలు, సంబంధాలకు ఈ కార్యక్రమంలో హాజరైన జనసందోహం నిదర్శనంగా నిలిచింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.

**- భావోద్వేగ వాతావరణంలో కార్యక్రమం**

ద్వాదశ దిన కర్మ సందర్భంగా విదిల్ రెడ్డి గార్డెన్‌లో విషాదభరిత వాతావరణం నెలకొంది. పుష్పలతను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమానికి వచ్చిన పలువురు ప్రముఖులు డాక్టర్ రఘును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. తల్లి తన పిల్లల జీవితానికి మార్గదర్శకురాలిగా నిలుస్తుందని, కుటుంబాన్ని ప్రేమానురాగాలతో ముందుకు నడిపించే తల్లి లేకపోవడం ఎప్పటికీ పూడ్చలేని లోటని పలువురు పేర్కొన్నారు. పుష్పలత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**- డాక్టర్ రఘు కుటుంబానికి అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు**

పుష్పలత మృతి వార్త వెలువడిన నాటి నుంచి డాక్టర్ రఘు కుటుంబాన్ని వివిధ వర్గాల ప్రజలు పరామర్శిస్తూ వచ్చారు. ద్వాదశ దిన కర్మ సందర్భంగా కూడా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల



నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తల్లి మృతితో విషాదంలో ఉన్న కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**- అమ్మను మించిన దైవం ఉన్నదా?**

తల్లి ప్రేమ, త్యాగం, ఆప్యాయతలకు సాటిగా ప్రపంచంలో మరేదీ లేదని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పిల్లల ఎదుగుదలలో తల్లి పాత్ర మరువలేనిదని, జీవితంలో ఎన్నో విజయాలు సాధించినా తల్లి లేని లోటు ఎప్పటికీ తీరదని అన్నారు. పుష్పలత భౌతికంగా దూరమైనప్పటికీ ఆమె అందించిన ప్రేమ, ఆప్యాయతలు, కుటుంబానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆమె జ్ఞాపకాలు కుటుంబ సభ్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

**- పుష్పలతకు ఘన నివాళులు**

విదిల్ రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన ద్వాదశ దిన కర్మ కార్యక్రమం పుష్పలతకు ఘన నివాళి కార్యక్రమంగా కొనసాగింది. వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సామాజికవేత్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న వినాయక నిమజ్జన వేడుకలు

మొదటిపేజీ తరువాయి

**నిమజ్జన స్థలం వద్ద అధికారులకు పలు సూచనలు చేశారు.**

వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, పాటల కార్యక్రమం భక్తులను అలరించింది. పిల్లలు, పెద్దలు ఆసక్తిగా తిలకించారు. వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో గుడి చెరువులో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 'బెస్ట్ మీసేవ వీఎల్ఈ' అవార్డు అందుకున్న నగునూరి శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మీసేవ వ్యవస్థ 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో 15వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెటా, మీసేవ సంయుక్తంగా అందజేసిన పురస్కారాన్ని నగునూరి శ్రీనివాస్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం, డిజిటల్ సేవలను బలోపేతం చేయడం, 'డిజిటల్ తెలంగాణ' లక్ష్య సాధనలో శ్రీనివాస్ చేస్తున్న కృషిని నిర్వాహకులు అభినందించారు. 'డిజిటల్ వీఎల్ఈలు బలమైన పౌరులు ఉజ్వల తెలంగాణ' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. స్థానిక వ్యాపారాల వృద్ధికి, ప్రజల్లో డిజిటల్ సేవలపై అవగాహన కల్పించేందుకు శ్రీనివాస్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డును అందజేశారు.




## వర్షాన్ని లెక్కచేయకుండా.. అంగరంగ వైభవంగా గణనాథుని నిమజ్జనం

**మేడిపల్లి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా గణనాథుని నిమజ్జనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణపయ్యకు వీడ్కోలు పలికారు. నిమజ్జన శోభాయాత్రలో డప్పు చప్పుళ్లు, నృత్యాలతో సందడి నెలకొంది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.



# ప్రజలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిమజ్జన వేడుకలు నిర్వహించాలి

- భక్తిశ్రద్ధలతో వేములవాడలో వినాయక నిమజ్జనోత్సవం- పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహం ఏర్పాటు..

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్- వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో గణనాధుడి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న విప్

- మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో సరదాగా నృత్యం చేసిన విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగి, బుధవారం నిమజ్జనోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. తొమ్మిది రోజుల పాటు బ్రాహ్మణోత్తములు, వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించిన విఘ్నేశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలిస్తున్నారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం స్వామి వారి నిమజ్జన వేడుకల్లో పాల్గొని స్వయానా జీపు నడిపారు.. అనంతరం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించారని తెలిపారు. నిమజ్జనోత్సవ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వరుడిని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని, ఎలాంటి కీడు, విఘ్నాలు కలగకుండా ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ ప్రతికూల ప్రభావాలు ఈ ప్రాంతంపై పడకుండా చూడాలని గణనాథుడిని వేడుకున్నారు.నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గుడి చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారనీ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్న మన్నారు.దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలు, మహానగరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో మంటపాల నిర్వాహకులు, భక్తులు ప్రభుత్వ అధికారులు, పోలీసులు, రెవెన్యూ, స్థానిక పాలకవర్గాలు సూచించిన నిబంధనలు, సలహాలను పాటించాలని కోరారు. భక్తి భావంతో పాటు క్రమశిక్షణ, ప్రశాంతతను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.విఘ్నేశ్వరుడి సంపూర్ణ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని విప్ ఆకాంక్షించారు.

# గణేశుడికి అడిషనల్ డీసీపీ.. సీఐ ప్రత్యేక పూజలు

**కరీంనగర్, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**





కరీంనగర్ ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ, ఆదర్శనగర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, త్రీటౌన్ సీఐ తిరుమల్ గౌడ్ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందించారు.నిమజ్జన ఊరేగింపు సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భక్తులు,యువత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు అధికారుల రాకతో ఆదర్శనగర్‌లో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు,యూత్ సభ్యులు,మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి అడ్డంకులు.. బండి రాధిక రామ్మోహన్ ఆవేదన

## అధికారులు న్యాయం చేయాలి

**సుల్తానాబాద్, సెప్టెంబరు 23 ( ప్రజా జ్యోతి):**



మున్సిపల్ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణానికి అనుమతులు తీసుకున్నప్పటికీ కొందరు అడ్డంకులు సృష్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని గణేష్‌నగర్‌కు చెందిన బండి రాధిక రామ్మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. పైసా పైసా కూడబెట్టుకుని 2024లో సర్వే నంబర్ 940/ఈ/1/1/1/1/1లో 250.50 గజాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో అనుమతి పొందిన అనంతరం ఇంటి నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు.అయితే పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన పలుకుబడిని ఉపయోగించి నిర్మాణ పనులను అడ్డుకుంటున్నారని రాధిక రామ్మోహన్ ఆరోపించారు. ఇప్పటికే మున్సిపల్ నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ వదిలినప్పటికీ మరింత స్థలం కావాలంటూ కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని నిలిపివేశారని తెలిపారు. ఈ విషయంపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు.పేదలకు ఒక నిబంధన, పలుకుబడి ఉన్నవారికి మరో నిబంధన అన్నట్లుగా వ్యవహరించడం సరికాదని రాధిక రామ్మోహన్ అన్నారు. తన భర్త రామ్మోహన్ చికెన్ సెంటర్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం నిర్మిస్తున్న ఇంటి పనులను అడ్డుకోకుండా అధికారులు వాస్తవాలను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. బెదిరింపుల నేపథ్యంలో తమకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను, సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేశారు.

# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా వినాయక నిమర్జనం...

## - ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులు అధికారులు...

## ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.**





మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుమాట్లాడుతూ మొట్టమొదటిసారిగా మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాని ఏర్పాటు చేయడం జరిగిందని తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఈ రోజు ట్యాంక్ బండ్ పైన నిమర్జనం చేయడం జరిగిందని పట్టణ ప్రజలు కూడా శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ట్యాంక్ బండ్ పైన నిమర్జనం చేసుకోవాలని నిమర్జనం చేసుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరువు కట్ట పైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనిఅన్నారు.ఈ సందర్భంగా ఆ గణనాథుని ఆశీస్సులు మనందరిపై ఉండి చేసే పనులలో విఘ్నాలు తొలగి విజయాలు కలగాలని పాడిపంట సమృద్ధిగా పండి రైతుల ఇంట ఎప్పుడు పండుగ వాతావరణం ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ లోకేష్, వైస్ చైర్మన్ నరాల శేఖర్, గౌరవ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,నాయకులు ప్రతాప రామకృష్ణ, నాయకులు, ప్రముఖులు, అధికారులు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపు నరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చొప్పదండి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం చాకుంట గ్రామంలో మాజీ ఎంపీటీసీ గోపు నరేందర్ రెడ్డి మంగళవారం పిడుగుపాటుకు మృతి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నరేందర్ రెడ్డి అకాల మరణం తనను తీవ్రంగా కలచి వేసిందని, పిడుగుపాటుతో నరేందర్ రెడ్డి ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని సుంకె పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయని తెలిపారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని కోరారు. పిడుగుపాటు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల భద్రతకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సుంకే రవిశంకర్ డిమాండ్ చేశారు.



# డీజే లు వద్దు బాజా నే ముద్దు - ఎస్ ఐ బి రామ్మోహన్

**కొనరావుపేట,సెప్టెంబర్.23(ప్రజాజ్యోతి)**

డీజే లు వద్దు బాజా నే ముద్దు అని కొనరావుపేట ఎస్ ఐ బి రామ్మోహన్ కోరారూ.వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై బి. రామ్మోహన్ మాట్లాడుతూ డీజే వద్దు.. బాజానే ముద్దు అంటూ నిమజ్జన వేడుకల్లో శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలని సూచించారు. నిమజ్జనం రోజున మధ్యాహ్నం నుంచే గణపతులను నిమజ్జనానికి తరలించాలని, నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజేలకు ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనవద్దని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని సూచించారు.మండలంలోని 28 గ్రామాల ప్రజలు, గణపతి మండపాల నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ అధికారులకు సహకరించి నిమజ్జన వేడుకలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై కోరారు.




# వాణినికేతన్ హై స్కూల్లో ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో బుధవారం రోజు వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయకుడు తొమ్మిది రోజుల పాటు ఉపాధ్యాయుల, విద్యార్థుల పూజలను అందుకున్నారు. సాంప్ర దాయ దుస్తులు ధరించిన విద్యార్థులు కోలాటం, దాండియా చేస్తూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రలో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామ సమీపంలోని ఎర్రకుంటలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధిల తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్యార్థులకుఉచిత బ్యాగుల పంపిణీ

**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.**

వేములవాడప్రభుత్వజూనియర్ కళాశాల, వేములవాడలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచి తంగా బ్యాగుల పంపిణీ కార్యక్ర మం నిర్వ హించారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేఆది శ్రీనివాస్, చేతుల మీదుగా విద్యార్థులకుఉచితబ్యాగులను అంద జేశారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో, వారి విద్యాభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచితంగా బ్యాగులను అందజేసిన ఆది శ్రీ నివాస్ ప్రభుత్వ జూనియర్ క ళాశాల,వేములవాడప్రిన్సిపాల్ ,అధ్యాపక బృందం విద్యార్థుల తరపున హృదయపూర్వక కృ తజ్ఞతలు, ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆ నందం వ్యక్తం చేస్తూ, తమకు అవసరమైన బ్యాగులను ఉచి తంగా అందజేసి నందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొన సాగాలని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆకాంక్షించారు.



# స్వచ్ఛత హి సేవలో భాగంగా ప్లాస్టిక్ రహిత సంచుల పంపిణీ



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ రహిత సంచులను ఎంపీడీవో శశికళ, ఎంపీఓ వహీద్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ ఏం.రాజు, పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏం పి డి ఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఇల్లంతకుంటను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ప్రత్యామ్నాయ సంచులను ఉపయోగించాలని సూచించారు.ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన గ్రామం కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముగు నాగరాజు శర్మ వార్డు సభ్యులు మామిడి సుశీల శ్రీకాంత్ గౌడ్ సెక్రటరీ చంద్రశేఖర్ వెంకన్న రవితేజ మహేష్ మహిళా సంఘాల సభ్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరు ప్యాక్స్ డైరెక్టర్ తిరుపతి యాదవ్ ను ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

**కోనరావుపేట,సెప్టెంబర్.23 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన వీరబోయిన తిరుపతి యాదవ్ కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కొలనూరు గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. గ్రామానికి చెందిన ప్రముఖులు, నాయకులు, శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తిరుపతి యాదవ్, నియామకం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం, సహకార సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు, రైతులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం వీరబోయిన తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అండగా ఉంటూ, ప్యాక్స్ ద్వారా అందే పథకాలు ప్రతి రైతుకు చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం సందర్భంగా వేములవాడ రూరల్ మండల ప్రజలకు పోలీసువారి విజ్ఞప్తి

### డీజేలకు అనుమతి లేదు

**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.**

గణేష్ నిమజ్జనం లో డీజేలు అధిక శబ్దం తో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదు.నిమజ్జనకార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి .ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యం చేయరాదు.పోలీసు శాఖ సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.సమయపాలన పాటించండి త్వరగా విగ్రహాలు నిమజ్జనం చేసుకోండి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, మద్యం సేవించి న్యూసెన్ చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి.ఇన్నిరోజులు భక్తి శ్రద్ధలతో శాంతియుతం గా నవరాత్రులు చేసుకున్నారు అదే విధంగా సురక్షితం గా నిమజ్జనం చేసుకొని పోలీస్ వారికి సహకరించగలరు.



## చిన్నారుల వినాయకుడి నిమజ్జనం

**సుల్తానాబాద్, సెప్టెంబరు 23 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని శివాలయం సమీపంలో చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా చిన్నారులు, స్థానికులు ఆటపాటలతో సందడి చేస్తూ గణనాథుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. పిల్లల ఉత్సాహంతో పరిసరాల్లో సందడి నెలకొంది.



# సుంకరి రవీందర్ కుటుంబం సేవా స్ఫూర్తి... పత్తిపాకకు 200 స్టీల్ ప్లేట్లు విరాళం



**ధర్మారం, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

పత్తిపాక గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి దాతల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ఇందులో భాగంగా గ్రామానికి చెందిన సుంకరి సాయికుమార్, మణికుమార్,రామ్‌లు తమ తండ్రి సుంకరి రవీందర్ జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి 200 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు.గ్రామంలో జరిగే శుభకార్యాలు,ఇతర సామూహిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ఈ స్టీల్ ప్లేట్లను అందించినట్లు దాతలు తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్లేట్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం కోసం పంచాయతీ చేపట్టిన కార్యక్రమానికి సుంకరి రవీందర్ కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి 200 స్టీల్ ప్లేట్లు అందించడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలు తమ ఇళ్లలో జరిగే శుభకార్యాలకు వీటిని ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమం అనంతరం ప్లేట్లను శుభ్రపరిచి గ్రామపంచాయతీకి తిరిగి అప్పగించాలని కోరారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు ఉంటాయని, ముఖ్యంగా వేడి ఆహారాన్ని ప్లాస్టిక్ పాత్రల్లో తీసుకోవడం వల్ల ప్లాస్టిక్‌కు సంబంధించిన సూక్ష్మకణాలు ఆహారంలో కలిసే అవకాశం ఉందని తెలిపారు.ఆరోగ్యకరమైన, పర్యావరణహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ పూసాల మల్లేశం, వార్డు సభ్యులు గాజుల ముని, జోగుల లక్ష్మీ కొమురయ్య, రేషవేణి మహేష్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ మీ-సేవ నిర్వాహకులకు ఘన సత్కారం

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

ఆర్టీసీ కళాభవన్‌లో నిర్వహించిన 15వ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ఉత్తమంగా మీ-సేవ కేంద్రాల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఆపరేటర్లను ఘనంగా సత్కరించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మిట్టపల్లి శ్రీనివాస్, నాగుల మల్లేశం, కన్నం తిరుపతి, యాంసాని నవీన్, అబ్దుల్ ఖదీర్, ముబీన్, కట్ల కుమార్‌లను టీఎంజీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్ అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు మీ-సేవ నిర్వాహకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



# పల్లిమక్తలో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం

## - 5, 6 వార్డుల్లో సర్పంచ్ అనూష ఆధ్వర్యంలో మరమ్మతు పనులు

**కోనరావుపేట,సెప్టెంబర్.23 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ప్రజా సమస్యలకు సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ తక్షణ పరిష్కారం చూపారు. గ్రామంలోని 5వ వార్డులో సీసీ రోడ్డు కింది భాగంలో తాగునీటి పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతూ, వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి,పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టించి సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా 6వ వార్డులో రోడ్డుపై మురుగు నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతూ, ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై కూడా వెంటనే చర్యలు చేపట్టి మురుగు నీరు నిల్వ లేకుండా తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్,మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు తాగునీటి విషయంలో గానీ, మౌలిక వసతుల విషయంలో గానీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రజిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# గణంగా గంగాధర క్షేత్ర గణపతి నిమ్మజనం

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి నిమజనోత్సవం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ రక్షణ ధ్యేయంగా మట్టి గణపతితో పాటుగా... పర్యావరణాన్ని కాపాడే విధంగా కేవలం వివిధ రకాల ఆకులతో, పువ్వులతో, వాహనాన్ని అలంకరించి డప్పు చప్పుల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున కోలాటాలు ఆడుతూ.. సాంప్రదాయ బద్ధంగా మంగళ హారతులతో.. ఊరేగింపు నిర్వహించి.. నిమజ్జనం ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఉపసర్పంచ్, గంగాధర క్షేత్ర పురోహితులు మూగు నాగరాజు శర్మ, మారుపాక అనిల్ కుమార్, షాదుల నిరంజన్, అంజాల సతీష్, రోడ్ల సుమన్, అంతటి పరుశు రాం, తదితరులు పాల్గొన్నారు.





# కోనరావుపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం

## - భక్తిశ్రద్ధలతో ఊరేగింపు.. జయజయధ్వానాలతో హోరెత్తిన గ్రామ వీధులు

**కోనరావుపేట,సెప్టెంబర్.23 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 9 రోజులుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు, నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని అలంకరిం చిన వాహనంపై ఉంచి గ్రామ ప్రధాన వీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు, కోలాటాలు, యువకుల నృత్యాలతో ఊరేగింపు కోలాహలంగా సాగింది. "గణపతి బప్పా మోరియా, పుఢ్చా వర్షి లౌకర్యా" అంటూ భక్తులు నినాదాలు చేశారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వామికి వీడ్కోలు పలికారు. అనంతరం స్థానిక చెరువు వద్ద విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కనగర్తిలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

## - భక్తి పాటలతో, కోలాట నృత్యాలతో ఊరేగింపు.. భక్తుల జయజయధ్వానాలు

**కోనరావుపేట,సెప్టెంబర్.23 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 9 రోజులుగా గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక మండపాల నిర్వాహకులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి పాటలు, కోలాట నృత్యాలు, యువకుల కేరింతల నడుమ గణపతి విగ్రహాలను గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు పెద్ద ఎత్తున జయజయధ్వానాలు చేశారు. మహిళలు మంగళహారతులు పట్టి, గణనాథుడికి వీడ్కోలు పలికారు. అనంతరం స్థానిక చెరువు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదేశంలో పూజారుల మంత్రోచ్చారణల మధ్య వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వినాయక మండపాల నిర్వాహకులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కోనరావుపేటలో విషాదం అప్పుల బాధతో గీత కార్మికుడు ఆత్మహత్య

## - గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణం.. కేసు నమోదు చేసిన పోలీసులు

**కోనరావుపేట,సెప్టెంబర్. 23(ప్రజాజ్యోతి)**



కోనరావుపేట మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. అప్పుల బాధ, మన స్థాపంతో ఓ గీత కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన లింగాపురం వెంకటస్వామి (65)గీత వృత్తిపై జీవనం సాగిస్తున్నాడు. సంతానం లేకపోవడం, అప్పుల భారం పెరగడంతో కొంత కాలంగా మనస్థాపానికి గురవుతున్నాడు. ఈ క్రమంలో ఉదయం 5 గంటల నుండి 11:30 గంటల మధ్యలో గ్రామ శివారులోని నారంగి చెట్టుకు సర్వీస్ వైరుతో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడని మృతుని భార్య లింగాపురం సత్తవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోనరావుపేట సబ్-ఇన్‌స్పెక్టర్ బి. రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు.నిమజ్జనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా సంబంధిత అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకున్నారు. నిమజ్జన ప్రదేశంలో భక్తుల రద్దీ, భద్రత, ఇతర సౌకర్యాలపై వివరాలను తెలుసుకున్నారు. కార్య క్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అధికారులకు సహకరిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పొనగంటి విష్ణు కుతాడి తిరుపతి నాయకులు సాయిని రవి, పూదరి శివకుమార్ గౌడ్ కుమ్మరిశ్యామ్ పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణనాథుల నిమజ్జన వేడుకలు

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు వేద బ్రాహ్మణుల మార్గదర్శకత్వంలో కుంకుమార్చన, లింగార్చన, మహా నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.నిమజ్జన మహోత్సవానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిది రోజులపాటు విద్యార్థుల ఉత్సాహం మధ్య గణనాథునికి పూజలు నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. గణనాథుని ఆశీస్సులతో విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భగవంతుని నామస్మరణ చేస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని నరేందర్ రెడ్డి సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనోధైర్యాన్ని పెంపొందించడంతో పాటు సానుకూలతను అందిస్తాయని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా అన్ని ప్రాంగణాల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించినట్లు తెలిపారు. నిమజ్జనోత్సవంలో విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సిబ్బంది చేసిన నృత్యాలు ఆకట్టుకోగా, విద్యార్థులు నృత్యాలతో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు నరేందర్ రెడ్డిని భుజాలపై ఎత్తుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఆయా ప్రాంగణాలు 'జై బోలో గణేష్ మహారాజ్ కీ', 'జై జై గణేశా', 'బై బై గణేశా' నినాదాలతో మార్మోగాయి.ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నిదానాలల్లోకెల్ల అన్నదానం మిన్న

## భోజనం అందించడాని మీ వంతు సాయం అందించండి మధు మహేష్

**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి**






వేములవాడ పట్టణం లో మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యం లో దాతల సహకారం తో బుధవారం రోజున స్థానిక టీటీడీ ధర్మశాల భీమేశ్వర రాజేశ్వర ఆలయం వద్దపేదలకుఅన్నదానంకార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నదాన శాశ్వత సభ్యులుగా డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టినరోజు పెళ్ళిరోజు, ఇతరత్ర కార్యక్రమా లకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానం చేయాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 9246939388కు సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

**నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ పసుల శ్రీధర్ ముంజ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.**

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- బావుసాయిపేట అంగడిలో ప్రజలకు అవగాహన

**కోనరావుపేట,సెప్టెంబర్.23 (ప్రజాజ్యోతి)**



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో బుధవారం జరిగిన వారపు అంగడి సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఉప సర్పంచ్ తిక్కల నవీన్,అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ.మార్పు మన నుండే మొదలవ్వాలనే నినాదంతో అంగడికి వచ్చిన ప్రజలకు, వ్యాపారులకు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులు వాడాలని సూచించారు. మనం ఇంటి నుండి బట్ట సంచులు తెచ్చుకుంటే వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు ఇవ్వాల్సిన అవసరం ఉండదని వివరించారు.ప్లాస్టిక్‌ను అధికంగా వినియోగించడం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలుగుతుందని, భూమిలో కలవక పంటలకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బట్ట సంచులు, కాగితపు సంచులు వాడాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువకుడిగా సామాజిక బాధ్యతతో ప్రజలకు అవగాహన కల్పించడం తమ కర్తవ్యమన్నారు. "మన గ్రామం – మన బాధ్యత, ప్లాస్టిక్ రహిత బావుసాయిపేట" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడిని సన్మానించిన సర్పంచ్

**గంగాధర సెప్టెంబర్ 23: (ప్రజా జ్యోతి):**

గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామంలోని చేనేత కుటుంబానికి చెందిన చెన్న రవి, లక్ష్మిల కుమారుడు..చెన్న సాయికుమార్ ఎస్ఎస్‌సీ సీజీఎల్–2025 పరీక్షల్లో విజయం సాధించి, భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఐసీలో జీఎస్టీ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గునుకొండ యశోద, మాజీ జడ్పీటీసీ గునుకొండా బాబు ఉద్యోగం సాధించిన సాయికుమార్ ను శాలువాతో సత్కరించి, అభినందించారు. సర్పంచ్ యశోద మాట్లాడుతూ.. యువత చెడువ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాల వైపు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలక వర్గం సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## హైనా దాడిలో లేగదూడ మృతి

**చిగురుమామిడి/సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి**

చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మొలుగురి రవీందర్ అనే రైతు తన వ్యవసాయ భూమి వద్ద గల షెడ్డులో కట్టేసిన లేగదూడపై బుధవారం తెల్లవారుజామున హైనా దాడి చేసి హతమార్చిందని బాధిత రైతు రవీందర్ తెలిపారు. రోజువారీలాగే వ్యవసాయ క్షేత్రంలోని షెడ్డులో లేగదూడను కట్టేసి తెల్లవారుజామున వచ్చి చూసేసరికి హైనా దూడను హతమార్చి అక్కడి నుండి పారిపోతూ కనిపించిందని ఫారెస్ట్ అధికారికి తెలిపారు.మృతి చెందిన లేగదూడ విలువ సుమారు 20వేల వరకు ఉంటుంది అని తెలిపారు.ఈ ఘటనపై రైతు వెంటనే అటవీ శాఖ అధికారులకు, పశు వైద్యాధికారికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమీనా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,పరిసరాలను,పాదముద్రలను పరిశీలించారు.

# వేములవాడ కొమ్ము కోయ నృత్యంతో అలరించిన కళాకారులు

- కళాకారులతో కలిసి చిందేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...

- వేములవాడ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆదివాసీ సంప్రదాయ 'కొమ్ము కోయ' నృత్య ప్రదర్శన భక్తులను, పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. వేములవాడ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని





ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కోయరంగాపురం గ్రామానికి చెందిన గిరిజన కళాకారులు తమ సంప్రదాయ వేషధారణ, నెమలి పింఛాలు, ఎద్దు కొమ్ముల కిరీటాలు ధరించి చేసిన నృత్య విన్యాసాలు చూపరులను కట్టిపడేశాయి. డోలు దరువులకు అనుగుణంగా వారు లయబద్ధంగా అడుగులు వేస్తూ పట్టణ పురవీధుల్లో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాకారుల ఉత్సాహాన్ని చూసిన ఆయన, స్వయంగా వారితో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. అనంతరం కళాకారులను శాలువాతో సత్కరించి అభినందించారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇలాంటి ప్రదర్శనలు సంస్కృతిని భావితరాలకు పరిచయం చేస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, ఆటో యూనియన్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి లైట్ల ఏర్పాటు!

**గంగాధర సెప్టెంబర్ 23: (ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం రంగరావుపల్లి గ్రామంలో వినాయక నిమర్జనం కార్యక్రమాలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని, ప్రజల సౌకర్యార్థము రోడ్డు కు దగ్గరగా ఉన్న చెట్టుకొమ్మలు మరియు కెనాల్ వద్ద భూమిని సర్పంచ్ దాసరి శంకరయ్య చదున, చేయించి, వీధిలైట్లు ఏర్పాటు చేశారు.





## పిడుగుపాటుకు వృద్ధురాలి మృతి.. కుటుంబంలో విషాదం

**ధర్మారం, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్):**

కూలీ పనులకు వెళ్లిన ఓ వృద్ధురాలు పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చామనపల్లి గ్రామానికి చెందిన మారం అంజవ్వ (60) బుధవారం రోజువారీ కూలీ పనుల కోసం జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామానికి ఆటోలో వెళ్లింది. పత్తి చేనులో కూలీ పనులు చేస్తుండగా ఒక్కసారిగా అకాల వర్షం, ఈదురుగాలులతో పాటు పిడుగు పడటంతో అంజవ్వ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో ఆమెతో పాటు కూలీ పనులకు వెళ్లిన మహిళలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మృతురాలికి భర్త ఎల్లయ్య, కుమారుడు సాగర్ ఉన్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## వర్షం లో సైతం విధులు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

- ఏర్వాట్లను ఎప్పటికప్పుడు అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,సెప్టెంబర్,23:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం లో ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు జరుగుతున్నాయి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారిమ అగ్రవాల్,రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, వర్షంలో కూడా దగ్గరుండి నిమజ్జన ఏర్పాట్లను చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు పట్టణ సీఐ వీర ప్రసాద్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది వేములవాడ మునిసిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీల నాయకులు అందరూ పాల్గొన్నారు.





## సాన్వి విద్యాసంస్థల ఆధ్వర్యం లో ఘనంగా వినాయక నిమజ్జనం

**కొత్తపల్లి సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ లోని సాన్వి విద్యాసంస్థలలో లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విద్యార్థులందరూ తొమ్మిది రోజులు వినాయకునికి ఘనంగా పూజలు చేసి ఈరోజు విద్యార్థులందరూ ఆటపాటలతో వినాయక నిమజ్జనం వేడుకలో పాల్గొని వినాయకుని కొత్తపల్లి చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎర్రం శెట్టి మునిందర్, లెక్చరర్లు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# డప్పు కళాకారులకు టీ షర్టులు అందజేత

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు. జిలకర రామస్వామి. జ్ఞాపకార్థం ఆయన కుమారులు జిలకర రాకేష్. నిశాంత్. శ్రీకాంత్ లు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా. డప్పు కళాకారులకు. సర్పంచ్ మనోహర్ రావుల చేతులమీదుగా బుధవారం రోజున అందజేశారు. టీ షర్ట్ లను అందించిన వారిని సర్పంచ్ తో పాటు గ్రామస్తులు అభినందించారు. ఆయన జ్ఞాపకార్థం రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బెజ్జాల సంపత్. సముద్రాల వసంత రాజేశం. డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# సంప్రదాయబద్ధంగా స్వర్ణకార సంఘం వినాయక నిమజ్జనం

**రాయికల్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**

రాయికల్ పట్టణ మండల స్వర్ణకార సంఘాల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన వేడుకలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి డప్పు, సన్నాయి, మంగళ వాయిద్యాల నడుమ రాయికల్ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని కొనసాగించారు. వినాయక విగ్రహం ఊరేగింపు సందర్భంగా పురవీధుల్లో భక్తులు, స్వర్ణకార సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళ వాయిద్యాల నడుమ సాగిన శోభాయాత్ర భక్తులను ఆకట్టుకుంది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ, భక్తి భావాన్ని చాటుతున్నామని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందేలా అందరూ కలిసిమెలిసి పండుగలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మూగల సంజీవ్ చారి, ప్రధాన కార్యదర్శి తోగిటి గోపి, కోశాధికారి పోలాచారి, ఉపాధ్యక్షుడు బ్రహ్మచారి, అలాగే పట్టణ సంఘం అధ్యక్షుడు దురిశెట్టి రంగయ్య, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి బెజ్జంకి పవన్, తుమ్మనపల్లి కృష్ణ, దురిశెట్టి ప్రశాంత్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మండల, పట్టణ స్వర్ణకార సంఘాలకు చెందిన సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.



# బీర్ పూర్ మండలంలో ముగిసిన గణేశ్ నవరాత్రులు: వర్షంలోనూ భక్తిశ్రద్ధలతో ఘనంగా గణనాథుడి నిమజ్జనం





**బీర్ పూర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండల వ్యాప్తంగా గత తొమ్మిది రోజులుగా ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న లంబోదరుని నిమజ్జన వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. 'గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా' అంటూ భక్తుల జయజయధ్వనాలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ల మధ్య మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాల శోభాయాత్ర కన్నులపండువగా సాగింది.

**వర్షాన్ని సైతం లెక్కచేయని భక్తులు:**

నిమజ్జన శోభాయాత్ర సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అయినప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. కుండపోత వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

**కామన్ ఏరియాలో మట్టి వినాయకుడి నిమజ్జనం:**

ఈ ఏడాది మండలంలో పర్యావరణ పరిరక్షణకు భక్తులు పెద్దపీట వేశారు. ముఖ్యంగా బీర్ పూర్ మండల కేంద్రంలోని కామన్ ఏరియాలో ప్రతిష్ఠించిన పర్యావరణ హిత మట్టి వినాయకుడు ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. రసాయన రంగులు లేకుండా పూర్తిగా మట్టితో తయారు చేసిన ఈ గణనాథుడిని స్థానికులు భక్తిశ్రద్ధలతో పూజించి, అంతే వైభవంగా నిమజ్జనానికి తరలించారు.


**స్థానిక జలాశయాల వద్ద భారీ ఏర్పాట్లు:**

భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మండలంలోని ప్రధాన చెరువులు, ఘాట్ల వద్ద రక్షణ బారికేడ్లను, రాత్రి వేళల్లో ఇబ్బంది లేకుండా ప్రత్యేక లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నీటి ఉధృతిని గమనిస్తూ లోతైన ప్రాంతాల్లోకి ఎవరూ వెళ్లకుండా ఈతగాళ్లను, బందోబస్తు సిబ్బందిని అలర్ట్ చేశారు.

**ప్రశాంత వాతావరణంలో వేడుకలు:**

భారీ వర్షం, ఉరుముల ఇబ్బందులు ఉన్నప్పటికీ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించడంతో నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఒకరికొకరు సహకరించుకుంటూ శోభాయాత్రను విజయవంతం చేశారు. వర్షంలోనూ భక్తి పారవశ్యంతో సాగిన ఈ నిమజ్జన వేడుకలు మండల ప్రజల్లో ప్రత్యేకంగా నిలిచిపోయాయి.

# గణేష్ నిమజ్జనంలో త్రుటిలో తప్పిన పెను ప్రమాదం: డ్రైవర్ సమయస్ఫూర్తితో బతికిపోయిన భక్తులు!





**బీర్ పూర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**

బీర్ పూర్ మండల కేంద్రంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన గణేష్ నిమజ్జన ఊరేగింపులో ఒక భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది. బీర్ పూర్ బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో రాత్రి వేళ కురుస్తున్న భారీ వర్షం కారణంగా విద్యుత్ అంతరాయంతో ఈ ఘోర అపశృతి చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే మండపం నుంచి గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనం కోసం ఒక ట్రాక్టర్‌పై తరలిస్తున్నారు. అయితే, అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం కారణంగా నిమజ్జన వాహనాన్ని (ట్రాక్టర్) రోడ్డు పక్కన కాసేపు నిలిపివేశారు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక భారీ టిప్పర్ లారీ (టీజీ 21 టి 1883), వర్షం కారణంగా రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో, ఆగి ఉన్న ట్రాక్టర్‌ను అమాంతం వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. టిప్పర్ ఢీకొట్టిన తీవ్రతకు ఆ ట్రాక్టర్ ఒక్కసారిగా పక్కనే ఉన్న కాలువ వైపు దూసుకెళ్లింది. ఆ సమయంలో ట్రాక్టర్‌పై విగ్రహంతో పాటు భక్తులు కూడా ఉన్నారు. ప్రమాదాన్ని క్షణాల్లో గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ ఏమాత్రం ప్యానిక్ అవ్వకుండా, అత్యంత సమయస్ఫూర్తితో వ్యవహరించి బ్రేకులు వేశాడు. కాలువ అంచున వాహనాన్ని చాకచక్యంగా ఆపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అప్రమత్తతతో వ్యవహరించడం వల్లే వాహనం కాలువలో పడకుండా ఆగిందని, లేదంటే పెద్ద ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ స్వల్పంగా దెబ్బతిన్నప్పటికీ, భక్తులకు ఎటువంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు మరియు వర్షం వేళల్లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# చేయూత పెన్షన్లకు క్షేత్రస్థాయి పరిశీలన ఇంటింటికీ వెళ్లి అర్హతలపై అధికారుల ఆరా?

**ఎండపల్లి, సెప్టెంబరు 23, ప్రజాజ్యోతి,**

తెలంగాణలో చేయూత పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరుకు సంబంధించి ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభమైంది. వెరిఫికేషన్ అధికారి, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, పాలకవర్గం సమన్వయంతో అధికారులు దరఖాస్తు దారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు.కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ వనరులు, జీవనోపాధి, సామాజిక, ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తూ దరఖాస్తుల్లో పేర్కొన్న సమాచారం వాస్తవ పరిస్థితులతో సరిపోల్చి చూస్తున్నారు. అర్హతల నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతుండటంతో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.



# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

**గంగాధర సెప్టెంబర్ 23: (ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం గట్టుబుత్కూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడికి తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నవరాత్రి పూజలు నిర్వహించారు. తొమ్మిదో రోజు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి శోభాయాత్రను ఘనంగా చేపట్టారు. భక్తులు కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొని వినాయకుడిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. యువత, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిగీతాలతో సందడి చేశారు. అనంతరం సంప్రదాయబద్ధంగా గణపతిని గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జనం చేశారు.



# గణనాథుడికి ఘనంగా వీడ్కోలు,

## మేళతాళాలు, డప్పు చప్పుళ్లతో భక్తుల సందడి..

**ఎండపల్లి, సెప్టెంబరు 23, ప్రజా జ్యోతి**



వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఎండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన శోభాయాత్రలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడిని నిమజ్జనానికి తరలించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించిన అనంతరం వినాయక విగ్రహాలను శోభాయాత్రగా నిమజ్జన ప్రదేశాలకు తరలించారు.పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన వినాయక విగ్రహాలతో శోభాయాత్రలు కొనసాగాయి. బ్యాండ్ మేళాలు, డప్పు చప్పుళ్లకు యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారులు, మహిళలు కూడా శోభాయాత్రల్లో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. జై గణేశ్' నినాదాలతో ప్రధాన వీధులు మార్మోగాయి.శోభాయాత్రలను తిలకించేందుకు స్థానికులు రోడ్ల వెంట పెద్ద సంఖ్యలో చేరారు. నిమజ్జనానికి తరలిస్తున్న గణనాథుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలుకుతూ గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావాలి అంటూ నినాదాలు చేశారు. దీంతో పలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కౌన్సిలర్లు

**రాయికల్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**



రాయికల్ పట్టణంలోని మైతాపూర్ రోడ్డు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిమజ్జనానికి తరలివచ్చే గణేష్ విగ్రహాల నిర్వాహకులు,



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.నిమజ్జన ప్రదేశంలో చేపడుతున్న పనులు, పారిశుద్ధ్య ఏర్పాట్లు,విద్యుత్ దీపాలు,రహదారి సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నిమజ్జన వేడుకలు విజయవంతంగా జరిగేలా మున్సిపల్ పాలకవర్గం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెద ధర్మపురి,పుర్రె శ్రీధర్,పల్లికొండ గంగాధర్,కూనారపు మానస, కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, మహేష్, నాయకులు మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు, సుధవేని మురళి,తోపారపు సురేష్,వేముల రాము,ఏఈ దీపక్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఫయాజ్,వినయ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి రోడ్డుపై కూలిన చెట్లు

## సర్పంచ్ సత్వర స్పందన.. జేసీబీతో తొలగింపు

**ధర్మారం, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**

భారీ ఈదురుగాలులతో కురిసిన వర్షానికి పలు చెట్లు విరిగిపడి రోడ్డుపై కూలడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలంలోని బొమ్మ రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ దార రాజ్ కుమార్ వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.రోడ్డుపై అడ్డంగా పడిన చెట్లను జేసీబీ సహాయంతో సిబ్బంది తొలగించారు. అనంతరం రహదారిపై రాకపోకలు యథావిధిగా కొనసాగేందుకు మార్గాన్ని పూర్తిగా క్లియర్ చేశారు. వర్షం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సర్పంచ్ చర్యలు చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

## - నేడు 25 గణపతుల నిమజ్జనం.. రేపు 65 విగ్రహాలకు వీడ్కోలు

## - శుక్రవారం సుమారు 110 గణపతుల నిమజ్జనం

## - మెట్ పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు

## - సీఐ కె. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో 100 మంది పోలీసులతో భద్రత













**కోరుట్ల, సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి**

వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో గణనాథుల నిమజ్జనానికి కోరుట్ల పట్టణంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు, రేపు, శుక్రవారం మూడు రోజుల పాటు పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శోభాయాత్రలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టారు.

**- మూడు రోజుల పాటు నిమజ్జన వేడుకలు**

కోరుట్ల పట్టణంలో ఈరోజు సుమారు 25 గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. రేపు గురువారం సుమారు 65 గణపతి విగ్రహాలకు నిమజ్జనం నిర్వహించనుండగా, శుక్రవారం సుమారు 110 గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీంతో చివరి రోజు పెద్ద సంఖ్యలో గణపతుల శోభాయాత్రలు జరిగే అవకాశం ఉండటంతో అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

**- 100 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు**

నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని మెట్పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో, కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో సుమారు 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్రలు జరిగే ప్రధాన మార్గాలు, నిమజ్జన ప్రాంతం, రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్ల వద్ద పోలీసులను మోహరించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నారు.

**- శాంతియుతంగా నిమజ్జనం పూర్తి చేయాలి**

గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్ణయించిన మార్గాల్లోనే విగ్రహాలను తరలించాలని, నిమజ్జన ప్రాంతంలో పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. యువత అత్యుత్సాహానికి పోకుండా, ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ పండుగను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

**- భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం**

నిమజ్జన ప్రాంతంలో భక్తుల భద్రతకు అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. రద్దీని నియంత్రించడంతో పాటు నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండనున్నారు.

**- వైభవంగా ముగియనున్న గణేష్ ఉత్సవాలు**

తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాలతో ముగియనున్నాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి గణపతి విగ్రహాలు శోభాయాత్రలుగా తరలిరానున్నాయి. డప్పులు, భజనలు, నృత్యాలతో భక్తులు గణనాథుడికి వీడ్కోలు పలకనున్నారు. "గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా" అంటూ భక్తులు గణనాథుడిని సాగనంపనున్నారు.మొత్తంగా మూడు రోజుల పాటు సుమారు 200 గణపతి విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో కోరుట్లలో పండుగ వాతావరణం నెలకొంది. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

---

# జగన్ కుటుంబానికి వి.హెచ్.ఆర్ భరోసా,పిల్లల చదువుల కోసం రూ.2 లక్షల ఆర్థిక సాయం,



**ఎండపల్లి, సెప్టెంబరు 23 ,ప్రజా జ్యోతి**

ఇటీవల మృతి చెందిన  మండలంలోని గుల్లకోట కు చెందిన ఎండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబాన్ని వి. హెచ్. ఆర్వ్యాల్ల హరీష్ రెడ్డి పరామర్శించి అండగా నిలిచారు. జగన్ పిల్లల చదువుల కోసం తన తరపున రూ.లక్ష, అమెరికాలోని తన ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ మిత్రుల తరపున మరో రూ.లక్ష.. మొత్తం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు,అలాగే మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ, ఎండపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.